

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 18 జూలై 2024



# జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదును సంబరంలా చేద్దాం



*** అన్ని నియోజకవర్గాల్లో 18వ తేదీ పండగ వాతావరణంలో కార్యక్రమాన్ని ప్రారంభించాలి**
*** పది రోజులపాటు ఆహ్లాదకర వాతావరణంలో కార్యక్రమం జరగాలి**
*** ఎన్నికల అనంతరం పార్టీ తీసుకున్న కార్యక్రమాన్ని ఉత్సాహంగా ముందుకు తీసుకువెళ్లండి**
*** యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు సభ్యత్వ నమోదు కోసం వేచి చూస్తున్నారు**
*** టెలీ కాన్ఫరెన్స్ లో రాష్ట్ర మంత్రి, పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**

శతఘ్ని న్యూస్: 'జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఓ వారధిలా ఉపయోగపడుతుంది. దీన్ని ప్రతి ఒక్క నాయకుడు, జన సైనికులు, వీర మహిళలు సరైన రీతిలో సద్వినియోగం చేసుకుంటే పార్టీ సిద్ధాంతాలు, శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇదో అద్భుతమైన వేదికగా నిలుస్తుంద'ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు, పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు సూచించారు. 18వ తేదీ నుంచి మొదలుకానున్న జనసేన క్రియాశీలక సభ్యత్వంలో పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగాలన్నారు. 10 రోజులపాటు పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు జరగనున్న తరుణంలో బుధవారం సాయంత్రం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, పార్టీ నాయకులు, శ్రేణులతో శ్రీ నాదెండ్ల మనోహర్ గారు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ "ఎన్నికల తర్వాత పార్టీ పరంగా తీసుకుంటున్న మొదటి కార్యక్రమం క్రియాశీలక సభ్యత్వ నమోదు. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ 100 శాతం స్ట్రయిక్ రేటు విజయం సాధించిన తరుణంలో పార్టీకి ప్రజల్లో విశేషమైన ఆదరాభిమానాలున్నాయి. ప్రజలు జనసేన పార్టీని సంపూర్ణంగా విశ్వసిస్తూ, శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వాన్ని బలపరుస్తున్నారు. పార్టీ ఏ కార్యక్రమం తీసుకున్నా స్వచ్ఛందంగా ప్రజల మద్దతు అందుతోంది. ఇలాంటి తరుణంలో పార్టీకి వారిని మరింత దగ్గర చేయాల్సి ఉంది. పార్టీ అందిస్తున్న క్రియాశీల సభ్యత్వం వారికి అందించాల్సిన అవసరం ఉంది. పార్టీకి గతంలో ఉన్న 6.47 లక్షల మంది క్రియాశీల సభ్యులను రెన్యువల్ చేస్తూనే కొత్త వారిని పార్టీలో చేర్చుకోవాల్సిన అవసరం ఉంది. గురువారం నుంచి ప్రారంభం అయ్యే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాతో సహా పార్టీ నాయకులంతా ఆయా కేంద్రాల్లో కార్యక్రమంలో పాల్గొనాలి. ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదును సమష్టిగా విజయవంతం చేయాల్సి ఉంది. కేవలం లాగిన్ ఐడీలు పొందిన వారిది మాత్రమే బాధ్యత అనుకోవద్దు. పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ కొత్త సభ్యత్వాలు పెంచేందుకు తగిన విధంగా కష్టపడాలి.

*** పార్టీ నుంచి పూర్తి సహకారం**


చాలా సింపుల్ గా ఆన్ లైన్ వేదికగా సభ్యత్వాన్ని సులభంగా నమోదు చేయవచ్చు. రెన్యువల్ చేసే వారికి కేవలం 5 సెకండ్లలోనే ప్రాసెస్ పూర్తవుతుంది. అలాగే కొత్త సభ్యత్వం అయితే దాదాపు 3 నుంచి 5 నిమిషాలపాటు తగిన డాక్యుమెంట్లు అప్ లోడ్ చేసి ప్రాసెస్ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఎక్కడా అవాంతరాలు లేకుండా పూర్తి స్థాయిలో సహాయం చేసేందుకు పార్టీ నుంచి ఐటీ టీం సిద్ధంగా ఉంటుంది. ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే వారి దృష్టికి తీసుకురావొచ్చు. కనీవిని ఎరుగుని రీతిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండగలా నిర్వహించాలి. పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు ఆయా జిల్లాల్లోని ఇతర ప్రాంతాలను పర్యవేక్షించాలి. ఎప్పటికప్పుడు తగిన సహాయాన్ని అందించాలి. ఎవరికి ఎవరు అన్నట్లుగా కాకుండా సమష్టిగా ఈ కార్యక్రమంలో పాల్గొందాం. అలాగే ఐటీ టీం అందించే శిక్షణ కార్యక్రమంలోనూ వాలంటీర్లు పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

*** ప్రణాళిక ప్రకారం కార్యచరణ రూపొందించుకోండి**

పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచనలకు అనుగుణంగా ఈసారి ప్రతి నియోజకవర్గంలో 50 మందికి లాగిన్ ఐడీలను ఇస్తున్నాం. వారంతా ప్రజల్లో తిరిగి, అందరితో మమేకమై సభ్యత్వాలను ఓ ఆహ్లాదకరమైన పోటీ రూపంలో పూర్తి చేయాలి. ముఖ్యంగా యువత పార్టీకి చాలా దగ్గరగా ఉంది. వారి సభ్యత్వాలను పెంచాలి. చాలామందికి సభ్యత్వం తీసుకుంటే జరిగే మేలు ఏమిటన్నది... ఏ పార్టీలో లేని విధంగా రూ.5 లక్షల బీమా గురించి తెలుసు. చాలా ప్రాంతాల్లో సభ్యత్వం గురించి ఆత్రుతగా ఎదురు చూస్తున్న వారు ఉన్నారంటే పార్టీ క్రియాశీల సభ్యత్వం ప్రజల్లోకి ఎలా వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు. దీన్ని వచ్చే 10 రోజుల్లో ఓ మహాక్రతువులా భావించి వాలంటీర్లు పనిచేయాలి. అలాగే వారితో నాయకులు నిత్యం టచ్ లో ఉండి పర్యవేక్షించాలి. దీనిపై అన్నిచోట్లా సమావేశాలను నిర్వహించుకోండి. ఓ ప్రణాళిక ప్రకారం ఎలా ముందుకువెళ్లాలి..? సభ్యత్వాలను ఎలా పెంచాలన్న దానిపై తగిన విధంగా కార్యాచరణ రూపొందించుకోండి. కేంద్ర కార్యాలయం నుంచి నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక సహాయ బృందం మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు. రేపటి నుంచి మొదలుకానున్న ఈ మహాయజ్ఞం ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగిపోతుందని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.

*** పార్టీ సభ్యత్వాన్ని పెంచేలా కృషి చేద్దాం : పి.హరిప్రసాద్, ఎమ్మెల్సీ, అధ్యక్షుల వారి రాజకీయ కార్యదర్శి**

ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుల వారి రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శ్రీ పిడుగు హరిప్రసాద్ గారు మాట్లాడుతూ... "పార్టీ సభ్యత్వాన్ని పెంచేందుకు పది రోజులు విస్తృతంగా ప్రజల్లో తిరిగి పనిచేద్దాం. చాలా ప్రాంతాల నుంచి లాగిన్ ఐడీలు పెంచాలని కోరుతున్నారు. కచ్చితంగా అవసరం మేరకు వాలంటీర్ల సంఖ్యను పెంచేందుకు, లాగిన్ ఐడీలను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. అయితే ఒకటి, రెండు సభ్యత్వాల కోసం కాకుండా ఎక్కువమందిని పార్టీకి అనుసంధానం చేసే వారికి లాగిన్ ఐడీలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదు. బుధవారం రాత్రి నుంచి అందరి లాగిన్ ఐడీలు యాక్టివేట్ అవుతాయి. గురువారం ఉదయం సభ్యత్వ నమోదు కార్యక్రమం ఓ పండుగలా ప్రారంభించాలి. మీడియాను ఆహ్వానించి ప్రజలకు కార్యక్రమ వివరాలు తెలియచేయాలి. సభ్యత్వ నమోదుపై రోజువారీ సమీక్ష జరగాలి. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు, వార్డులు కవర్ అయ్యేలా ప్రణాళిక సిద్ధం చేసుకోండి. పార్టీ భావజాలంతో కనెక్ట్ అయ్యే ప్రతి ఒక్కరూ క్రియాశీలక సభ్యులుగా మారాలి. దీనికి నాయకులు, కార్యకర్తలు బాధ్యత తీసుకొని సభ్యత్వాలను పెంచాలి. అన్ని విధాలా సహాయసహకారాలు అందించేందుకు పార్టీ ఐటీ విభాగ ఛైర్మన్ శ్రీ శ్రీనివాస్ మిరియాల ఆధ్వర్యంలో బృందం సిద్ధంగా ఉంటుంది. పూర్తిస్థాయిలో అన్ని నియోజకవర్గాల నుంచి వెనువెంటనే వాలంటీర్ల లిస్టులను అందించండి. ప్రతిష్టాత్మకంగా తీసుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నాయకులు, జన సైనికులు, వీర మహిళలు జయప్రదం చేయాలని కోరుతున్నాను" అన్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ బి. మహేందర్ రెడ్డి, కోశాధికారి శ్రీ ఎ.వి.రత్నం పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 18 జూలై 2024




# నరసాపురం ఎంపీడీఓ అదృశ్యంపై విచారణ చేపట్టండి



*** నరసాపురం ఫెర్రీ బకాయిల వివరాలు అందించండి**

*** అధికారులకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

శతఘ్ని న్యూస్: నరసాపురం ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీ ఎమ్. వెంకటరమణారావు అదృశ్యం, అందుకు దారి తీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆదేశించారు. అదృశ్యమైన అధికారి ఆచూకీ కనిపెట్టే చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. శ్రీ వెంకట రమణారావు రాసిన లేఖ, అందులోని వివరాల గురించి ఆరా తీశారు. నరసాపురం ఫెర్రీ కాంట్రాక్టర్ బకాయిలు అంశాన్ని లేఖలో ప్రస్తావించిన విషయాన్ని అధికారులు ఉప ముఖమంత్రివర్యులు దృష్టికి తీసుకువచ్చారు. ఫెర్రీ బకాయిల వివరాలు, ఈ విధంగా బకాయిలు పెడుతున్నవారి వివరాలను తక్షణమే అందించాలని ఉప ముఖ్యమంత్రి గారు తెలిపారు. ఒక అధికారి అదృశ్యమయ్యే పరిస్థితికి కారకులైనవారిపై చట్ట ప్రకారం చర్యలకు ఉపక్రమించాలని ఆదేశించారు.

## క్రియాశీల సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన చిన్నా రాయల్

శతఘ్ని న్యూస్: పుంగనూరు, ఈనెల18 వతేది నుండి 28 వతేది వరకు రాష్ట్రవ్యాప్తంగా క్రియాశీల సభ్యత్వం నమోదు చేయించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు పుంగనూరు నియోజకవర్గంలో కూడా 50 మంది వాలంటీర్లతో జనసేన క్రియాశీల సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అందరూ విజయవంతం చేయాలని పుంగనూరు నియోజకవర్గ జనసెన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చిన్నా రాయల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.




## క్రియాశీలక సభ్యత్వం నమోదు కరపత్రం ఆవిష్కరించిన బండారు శ్రీనివాస్

శతఘ్ని న్యూస్: కొత్తపేట, ఈ నెల 18 నుండి ప్రారంభం కాబోతున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి సంబంధించిన కొత్తపేట నియోజకవర్గ కరపత్రం బుధవారం సాయంత్రం నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ వాడపాలెం కార్యాలయం నందు విడుదల చేసారు. గత సంవత్సరం 13 వేలు పైచిలుక సభ్యత్వాలు కొత్తపేట నియోజకవర్గంలో నమోదు కాగా ఈ సంవత్సరం మరింత మందికి సభ్యత్వాలు నమోదు చేసి పార్టీకి చేరువ చేయాలని పిలుపునిచ్చారు. ఈ సారి కూడా సభ్యత్వ నమోదులో కొత్తపేట నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచే విధంగా అందరం కృషిచేద్దాం అని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో గత సంవత్సర కాలం(2023–24)గా వివిధ ప్రమాదాలకు గురైన 36మంది కార్యకర్తల కుటుంబాలకు 67లక్షల 19వేల 483 రూపాయలు అందించడం జరిగింది. 12మంది ప్రమాదవశాత్తు మరణించగా ఈ క్రియాశీలక సభ్యత్వం ద్వారా 60 లక్షల రూపాయలును ఒక్కొక్క కుటుంబానికి 5లక్షల రూపాయలు చొప్పున ఇచ్చి పార్టీ ఆదుకుందని, వివిధ ప్రమాదాల్లో గాయపడిన 24మంది కార్యకర్తలకు 7లక్షల 19 వేల 483 రూపాయలు ఈ సంవత్సర కాలంలో పవన్ కళ్యాణ్ తరుపున మెడికల్ ఇన్సూరెన్స్ చెక్కులు అందించాం అని తెలిపారు. భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ కార్యకర్తల కోసం ఈ విధంగా చేసి ఉండదు అని, పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కార్యకర్తలకు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నారు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జనసైనికుల సంక్షేమమే జనసేనాని ధ్యేయం: యు.పి.రాజు



శతఘ్ని న్యూస్: రాజాం, జులై 18 నుండి 28 వరకు జరగనున్న క్రియాశీలక సభ్యత్వ నమోదు మహా యజ్ఞం కార్యక్రమంలో ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జనసైనికుడు, వీర మహిళ భాద్యతగా పాల్గొని జనసేనలో ఉన్న ప్రతి ఒక్కరికి సభ్యత్వ నమోదు మరియు రెన్యువల్ జరిగేలా కృషి చేయాలనీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి & రాజాం నియోజకవర్గం నాయకులు యు.పి.రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా యు.పి. రాజు మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న ప్రతి జనసైనికుడి కుటుంబానికి పార్టీని నమ్ముకున్న వారికి రక్షణ కల్పించి వారి సంక్షేమమే ధ్యేయంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అండగా నిలబడుతున్నారని జనసైనికుల సంక్షేమమే లక్ష్యంగా వారి కుటుంబాలకు భరోసా అందించేందుకు పవన్ కళ్యాణ్ రూపొందించిన క్రియాశీలక సభ్యత్వ నమోదు మహాయజ్ఞం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు. జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం వలన 5 లక్షల ప్రమాద జీవిత భీమా, 50 వేల వరకు ప్రమాద భీమా సదుపాయం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలి: ఫణి కుమార్ కొండపల్లి



శతఘ్ని న్యూస్: పొన్నూరు, ఈ నెల 18 నుండీ ప్రారంభమగు 4వ విడత జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం 28 న ముగుస్తుంది. కావున మన కాపు, తెలగ, బలిజ, మున్నూరు కాపు, తూర్పు కాపు మరియు ఒంటరి కులాల సోదర సోదరీమణులకు విజ్ఞప్తి, ప్రతి ఒక్కరు జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకోండి మరియు చేర్పించండి. ఎందుకంటే ఈ సభ్యత్వం అనేది మీ భవిష్యత్ కి జనసేన అధినేయ పవన్ కళ్యాణ్ ఇచ్చే భరోసా. అత్యవసర పరిస్థితులలో, అనుకోని దురదృష్ట సంఘటనలు ఏమైనా జరినప్పుడు కుటుంబానికి ఆసరాగా ఉపయోగపడుతుంది అనే సదుద్దేశంతో జనసేన అధినేయ పవన్ కళ్యాణ్ అందించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరుతున్నాను. కాపు హక్కుల పరిరక్షణ సమితి నియోజకవర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు మరియు గౌరవ సభ్యులు అందరూ జనసైనికులతో కలిసి కాపు, బిసి, ఎస్సి, ఎస్టి & మైనారిటీ సోదరులందరిని సభ్యులుగా నమోదు చేసే కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతున్నామని కాపు హక్కుల పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఫణి కుమార్ తెలిపారు.

## కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరికి ఘనస్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్ బాషా



శతఘ్ని న్యూస్: మదనపల్లె, కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు నితిన్ గడ్కరి మదనపల్లె పర్యటనకు విచ్చేసిన సందర్భంగా బుధవారం మదనపల్లె పట్టణంలోని చిప్పిలి గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ స్వాగతం పలికారు. కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పుష్పగుచ్చం అందించి దుశ్శాలువతో సన్మానించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో పాటు జనసేన రీజనల్ కో–ఆర్డినేటర్ శ్రీమతి దారం అనిత స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన–టీడిపి కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

SRI TV

గురువారం, 18 జూలై 2024







## వాహన చోదకులు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించాలి: సుజనా చౌదరి

శతఘ్ని న్యూస్: విజయవాడ పశ్చిమ, హెల్మెట్ ధరించడంతో ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని వాహనచోదకులకు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలియచేశారు. నియోజకవర్గంలోని పర్యటనలో భాగంగా బుధవారం భవానిపురం శివాలయం సెంటర్ వద్ద నుంచి స్వాతి సెంటర్ వరకు ఏర్పాటు చేసిన హెల్మెట్ ధరించడం వలన వాహన చోదకులకు ఎటువంటి మేలు జరుగుతుంది అనే విషయాలపై చైతన్య పరిచే కార్యక్రమం చేపట్టి సుజనా చౌదరి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాహన చోదకులు అందరూ హెల్మెట్ ధరించాలని దీంతో ప్రమాదాల బారిన పడకుండా ఉంటారన్నారు. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ , కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం హెల్మెట్ ధరించాలన్నారు. ఈ ర్యాలీలో ట్రాఫిక్ ఏసిపి బి జనార్ధన్, భవానిపురం సిఐ ఉమామహేశ్వరరావు, జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్ ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, బొమ్మసాని సుబ్బారావు, జనసేన 42 వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష, 49వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, ట్రాఫిక్ సిబ్బంది, ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.




## పర్యావరణ పరిరక్షకుడు పవన్ కళ్యాణ్: ఆళ్ళ హరి

శతఘ్ని న్యూస్: గుంటూరు, జనసేన పార్టీ ప్రధాన సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధిక ప్రాధాన్యం ఇస్తూ కార్యాచరణ రూపొందించటం ఎంతో సంతోషకరమని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పర్యావరణానికి ప్రమాదకరంగా మారిన వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కల పెంపకానికి ఇతోధికంగా ప్రోత్సాహానిస్తూ పర్యావరణ పరిరక్షకుడిగా పవన్ కల్యాణ్ వినుతికెక్కాడని ఆయన కొనియాడారు. పవన్ కళ్యాణ్ పిలుపునందుకొని ప్రకృతి ప్రేమికుడు, దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ అధ్యక్షుడు మంజునాథ్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్ అగ్రహారంలోని ఎత్తురోడ్డు సెంటర్లో ఆయన పంచవటి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన పర్యావరణ విధ్వంసం మానవాళికి ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ పర్యటించిన ప్రతీచోటా చుట్టుపక్కల ఉన్న వందల ఏళ్ళనాటి పచ్చని చెట్లని సైతం నరికేసారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించటం ఎంతో ముదావహం అన్నారు. ఈ మహాయజ్ఞంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులమవుదామని, భావితరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మానవాళికి ఉబ్బసం, ఆస్మా వంటి వ్యాధులకు కారణమవుతున్న కోనో కార్పస్ చెట్ల స్థానంలో ఉసిరి, తులసి, రావి, నేరేడు, బిల్వ వంటి దేవతా వృక్షాలను నాటాలని ప్రజల్ని కోరారు. మొక్కలు నాటడమే కాకుండా అవి పెరిగి పెద్దయ్యే వరకు బాధ్యతగా వాటిని సంరక్షించాలని అప్పుడే మన లక్ష్యం సంపూర్ణంగా నెరవేరుతుందని ఆళ్ళ హరి అన్నారు. తొలుత రావి, తులసి, నేరేడు, ఉసిరి, వేప మొక్కలు నాటి పూజలు చేశారు. కార్యక్రమంలో జీ వెంకట్రావు, ఆకుల వెంకటేశ్వర్లు, తన్నీరు ఉదయ్, కేదార్, శివ, చైతన్య, బెల్లంకొండ రాము, నాజర్ వలి తదితరులు పాల్గొన్నారు.



## క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకొని జనసేన పార్టీలో భాగ్యస్వామ్యులు కండి

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరులో బుధవారం జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ కూడా తమ కార్యకర్తల గురించి గానీ, వారి కుటుంబాల గురించి గానీ ఆలోచించిన దాఖలాలు లేవు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తలకి ప్రాణహాని ఏదైనా కలిగినా, యాక్సిడెంట్ గా హాస్పిటల్లో వైద్యం నిమిత్తం చేరిన వాళ్ళ కుటుంబాలకి అండగా ప్రాణహాని కలిగితే ఐదు లక్షలు హాస్పటల్ నిమిత్తం 50 వేల రూపాయలు వరకు అందించే విధంగా ఆ కుటుంబాలకి జనసేన పార్టీ అండగా కార్యకర్తలకి క్రియాశీలక సభ్యత్వంతో పాటు పార్టీలో భాగస్వాములు అయ్యే విధంగా ఈ యొక్క క్రియాశీలక సభ్యత్వాన్ని వెలుగులోకి తీసుకురావడం జరిగింది. అందులో భాగంగా 3 విడతలు పూర్తయి ఇప్పుడు నాలుగో విడత ఈ నెల 18వ తారీకు నుంచి 28వ తారీకు వరకు కొనసాగుతుంది కాబట్టి సర్వేపల్లి నియోజకవర్గంలోని పవన్ కళ్యాణ్ అభిమానులు జనసైనికులు జనసేన నాయకులు వీర మహిళలు ప్రతి ఒక్కరు కూడా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకొని పార్టీలో భాగస్వాములు అవుతారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సర్వేపల్లి నియోజకవర్గంలోని 50 మంది క్రియాశీలక సభ్యత్వాలు చేసే ఏజెంట్లను సెలెక్ట్ చేసి పార్టీ అధిష్టానానికి పంపించడం జరిగింది. అందులో 50 మంది ద్వారా ఐదు మండలాల్లో కూడా క్రియాశీలక సభ్యత్వాలను చేయించడం జరుగుతుంది. ఇప్పటివరకు జనసేన పార్టీ ఆరు లక్షల 70 వేల మంది క్రియాశీలక సభ్యులుగా పార్టీలో భాగస్వామ్యం అవడం జరిగింది. అందులో భాగంగా లక్ష కుటుంబాలకి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వంలో భాగంగా ప్రాణహాని కలిగిన వాళ్ళని ఆదుకోవడం జరిగింది. ఈ క్రియాశీలకు సభ్యత నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, శ్రీహరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, మస్తాన్, కిషోర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.




## దళితుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి: రాటాల రామయ్య

శతఘ్ని న్యూస్: రాజంపేట, ఒంటిమిట్ట మండలానికి చెందిన కదిరి ప్రభాకర్ పై వేడి నూనె పోసి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య అన్నారు. రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు బుధవారం రాజంపేటలోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాటాల రామయ్య మాట్లాడుతూ దుకాణం వద్ద బండపై పడుకోవడమే ప్రభాకర్ చేసిన నేరమైపోయిందని చిన్న విషయానికి అహంకారంతో అతనిపై కాగుతున్న నూనె పోయడం దుర్మార్గమైన చర్య అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుల వ్యవస్థ ఇప్పటికీ మారలేదన్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత భాస్కర్ పంతులు, జనసేన వీర మహిళ జెడ్డా శిరీష తదితరులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 18 జూలై 2024





## దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు అనే నానుడిని కూటమి ప్రభుత్వం నిజం చేసే విధంగా అడుగులు వేస్తుంది: గాదె



శతఘ్ని న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, వట్టిచెరుకూరు మండలం, పల్లపాడు గ్రామంలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మార్పు కోసం పార్టీ మొదలుపెట్టారని, ఆ మార్పు కోసం జనసైనికులు, వీర మహిళలు ఆయన్ని పూర్తిగా నమ్మి ఆయన వెన్నంటే ఉండి ఈరోజు కూటమి ప్రభుత్వం స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు. అలాగే దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు అనే నానుడిని కూటమి ప్రభుత్వం నిజం చేసే విధంగా అడుగులు వేస్తుంది అని అన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి రాష్ట్రాన్ని పునర్మిస్తారని, అలాగే రైతాంగం గత ఐదేళ్లుగా పడుతున్న ఇబ్బందులను కూటమి ప్రభుత్వం సరిచేసి వారి కళ్ళల్లో ఆనందం చూసే విధంగా పనిచేస్తుందని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన వీరమహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, ప్రోగ్రామింగ్ కమిటీ నెంబర్ యడ్ల వెంకటేశ్వరరావు, వట్టిచెరుకూరు మండల అధ్యక్షులు పత్తి భవన్నారాయణ, 31వ డివిజన్ అధ్యక్షులు మధులాల్, జనసేన నాయకులు సతీష్, పల్లపాడు గ్రామ అధ్యక్షులు పావేటి శ్రీనివాసరావు, సెక్రటరీ సోమశంకర్, అలాగే గ్రామ నాయకులు వెంకటనారాయణ, జనసైనికులు మరియు వీరమహిళలు పాల్గొన్నారు.

## జంగా శివారెడ్డికి ప్రమాధ్భీమా చెక్కు అందజేత

శతఘ్ని న్యూస్: మైలవరం, జనసేనపార్టీ కార్యాలయం మైలవరం నందు జనసేనపార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) చేతుల మీదుగా క్రియాశీలక సభ్యుడైన జంగా శివారెడ్డికి క్రియాశీలక సభ్యత్వం ద్వారా ప్రమాద భీమా పాలసీ ప్రకారం రూపాయలు 49,980/- చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా అక్కల గాంధీ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంచి సదుద్దేశంతో కార్యకర్తల క్షేమం కోసం ప్రవేశపెట్టిన క్రియాశీలక సభ్యత్వం ఎంతోమంది జనసైనికులను, వీరమహిళలను ఆదుకుంటుంది అని కొనియాడారు. ఈనెల 18వ తేదీ నుండి 28వ తేదీ వరకు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, మైలవరం టౌన్ అధ్యక్షులు గజరాజు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జీ.వీ.రవితేజ, మండల నాయకులు కూసుమంచి కిరణ్ కుమార్, మల్లారపు దుర్గాప్రసాద్, చంద్రాల మురళీకృష్ణ, ఉయ్యూరు నాగరాజు, మైలవరం వార్డ్ మెంబర్ చిట్టిబాబు, గ్రామ నాయకులు తోట మాధవరావు, వీర్ల పౌల్ రాజ్, జనసైనికులు నవీన్, నీలి రాంబాబు, సురేష్, డి.రజిని కుమార్, రవీంద్ర, శీలం వరబాబు తదితరులు పాల్గొన్నారు.




## కొత్త డ్రైనేజీలు నిర్మించాలి..!



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, అడ్డతీగల మండలం, తుంగమడుగులు పంచాయతీ కూటమి జనసేన తెలుగుదేశం పార్టీలు అడ్డతీగల మండలం నాయకులు పర్యటించారు. గ్రామాల్లో సమస్యలు ప్రజలు అడగగా మా గ్రామాల్లో డ్రైనేజీలు లేవని మాకు కొత్త డ్రైనేజీలు నిర్మించాలని వాటర్ ట్యాంక్ నుంచి మంచినీరు లీక్ అవుతుందని వాటర్ ట్యాంక్ దగ్గర బోరు వేశారు గాని దానికి మోటర్ లేదని గ్రామంలో మెయిన్ డ్రైనేజీ మట్టితో పేరిగిపోయి వర్షం పడితే రోడ్డుమీద నీరు పైకి వస్తుందని పరిష్కారం చూపాలని దుప్పుల పాలెం, పెద్ద మనకనగడ్డ గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల శీను, చేదల రామకృష్ణ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు, అన్నం అబ్బాయిరెడ్డి బూత్ ఇన్చార్జి, సారపు రాజబాబు బూత్ ఇన్చార్జి, మడకం పోతూరాజు, బీరబోయిన జోగారావు, అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, వెంకటేష్, బాబి, కట్టా ప్రసాద్ మరియు గ్రామస్తులు మాజీ వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి



శతఘ్ని న్యూస్: భైంసా పట్టణంలోని నర్సింహానగర్‌లో ఎరుకల కుర్రు సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏకలవ్యుణి జయంతిని పురష్కరించుకొని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొని జెండా ఆవిష్కరించి, ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా నాయకులు నారాయణ మాట్లాడుతూ ఎరుకల సమాజంపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది. కుల వృత్తి అంతరించి పోతున్న కాలంలో పనులు లేక చాలా ఇబ్బందిపడాల్సి వస్తుంది. వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించి, అదేవిధంగా విగ్రహ ఏర్పాటు, సంఘ భవనం నిర్మాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్ల కోసం సహకరించాలని ఎంఎల్ఏ ను కోరారు. జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు ఏకలవ్యుడి చరిత్రను కొనియాడారు. ఎరుకల సమాజానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, డిమాండ్ చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, సోలంకే భీమ్ రావు జెడ్పీటీసీ, తెలంగాణ జెఏసి చైర్మన్ ముష్కం రామ కృష్ణ గౌడ్, ఆర్ ఎస్ ఎస్ సంఘ్ నాయకులు దామోదర్, వేణు కౌన్సిలర్ తోట విజయ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు మల్లేష్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ, షేర్ల పోశెట్టి, శేషారావు, సుభాష్, గజ్జు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మర్రివలస గ్రామంలో శ్రమదానం..!

శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల, జి.సిగడాం మండలం, మర్రివలస గ్రామంలో జనసేన నాయకుడు విక్రమ్ సందీప్ ఆధ్వర్యంలో రోడ్డు మీద పేరుకుపోయిన మట్టిని మొత్తం తీసేసి రొడ్డుని బాగు చేయటం జరిగింది. ఇందులో స్వతహాగా చాలా మంది వచ్చి చెయ్యి చెయ్యి కలిపి ఈ పనిలో సహాయం చేసిన ప్రతి ఒక్కరికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం


గురువారం, 18 జూలై 2024

## నెల్లూరు రూరల్ డివిజన్, మండల నాయకులతో జనసేన పార్టీ కోర్ కమిటీ సమావేశం



శతఘ్ని న్యూస్: నెల్లూరు, గోమతి నగర్లో ఏర్పాటు చేసిన నెల్లూరు జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలతో జాతీయ మీడియా ప్రతినిధి, జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో ఏర్పడిన కోర్ కమిటీ సమావేశంలో నెల్లూరు రూరల్ కు సంబంధించిన 26 డివిజన్,నె ల్లూరు రూరల్ మండల నాయకులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో జిల్లా కేంద్రంగా ప్రతి పల్లెలోనూ, డివిజన్లలో జనసేన చేపట్టనున్న క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేయాలని. జిల్లా కార్యాలయం నందు ఎల్లవేళలా జనసేన నాయకులు కొణిదెల నాగబాబు ప్రియమిత్రుడు జమీర్ కార్యాలయం ఇన్చార్జిగా అందుబాటులో ఉంటారని, ఎవరైనా ఎప్పుడైనా ఇక్కడికి వచ్చి సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యాలయం ఇంచార్జ్ జమీర్, కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్, కృష్ణారెడ్డి, రవి, నాగరత్నం యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, కాకు మురళీ రెడ్డి, చదలవాడ రాజేష్, శ్రీరామ్, శ్రీపతి రాము మరియు సిటీ డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో మోటూరి దంపతులు..!



శతఘ్ని న్యూస్: అమలాపురం, 365 రోజులు జనసేన పార్టీకి ప్రజాసేవ చేస్తూ పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు అలాగే కోనసీమ జిల్లా అధికారులు మరియు కోనసీమ ప్రజలు ప్రజాసేవ చేస్తూ మన్ననలు పొందిన మోటూరి దంపతులు అలవరం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రేసులో ఉన్నారని ఆ దంపతులు తెలియజేశారు.

## జనసైనికుడి కుటుంబానికి రక్షణ కల్పించాలనే అధినేత ఆలోచనలు అమలు చేయాలి: జనసేన జానీ



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, జనసేన జానీ మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ ముఖ్య విజ్ఞప్తి జులై 18 నుండి 28 వరకు జరగనున్న 4వ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జనసైనికుడు, వీరమహిళ భాద్యతగా పాల్గొనండి, కొత్త సభ్యత్వ నమోదుతో పాటు, సభ్యత్వ రెన్యువల్ కార్యక్రమం జరిగేలా, ప్రతి జనసైనికుడి కుటుంబానికి రక్షణ కల్పించాలనే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనను అమలు చేయాల్సిందిగా కోరుతున్నానని తెలిపారు. జనసేన ఆక్టివ్ మెంబర్షిప్ లో పాలకొండ నియోజకవర్గం నుంచి అత్యధికముగా సభ్యత్వం జరగాలి అని పాలకొండ నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ పిలుపినిచ్చారని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి క్రియశీలక సభ్యత్వ వాలంటీర్ జనసేన జానీ నియోజకవర్గం జనసేన మండల & గ్రామ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు అందరికి పిలుపునివ్వడం జరిగింది.

## జనసేన క్రియాశీల సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: వబ్బిన సన్యాసి నాయుడు



శతఘ్ని న్యూస్: ఎస్.కోట నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈనెల18 వతేది నుండి 28 వతేది వరకు రాష్ట్రవ్యాప్తంగా క్రియాశీల సభ్యత్వం నమోదు చేయించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు ఏస్.కోట నియోజకవర్గములో కూడా 50 మంది వాలంటీర్స్ కి లింకులు ఇస్తున్నామని వారందరూ అన్ని గ్రామాలు తిరిగి జనసైనికులను కలిసి క్రియాశీల సభ్యత్వాలు తీసుకునేలా ప్రోత్సహించాలని వాలంటిర్సుకి పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం 500 రూపాయలు కట్టి జనసైనికులు పార్టీ ఆక్టివ్ మెంబర్షిప్ తీసుకుంటే, ఏక్సిడెంట్ అయి హాస్పిటల్ అడ్మిట్ అయినవారికి వైద్య ఖర్చుల నిమిత్తము 50 వేల వరకు, చనిపోతే వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ అమౌంట్ లభిస్తుందని, కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు, ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 5 మండలాల జనసైనికులకు పార్టీ అభిమానులకు జనసేన పార్టీ నాయకులు వబిన సన్యాసి నాయుడు పిలుపునిచ్చారు.

## జనసేనానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది: సోమరౌతు అనురాధ



శతఘ్ని న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం, జనసేన పార్టీ సిద్ధాంతాలు, భావజాలం నచ్చి తన వెంట నడిచే కార్యకర్తలను కన్నబిడ్డల్లా చూసుకునే నాయకుడు పవన్ కళ్యాణ్ అని జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ అన్నారు. ఈ నెల 18 నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం కానున్న నేపధ్యంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కష్టం , ధర్మం తెలిసిన మహోన్నతమైన నాయకుడు పవన్ కళ్యాణ్ అంటూ కొనియాడారు. జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యతం అనేది సామాజిక బాధ్యతతో కూడుకున్నదన్నారు. ఏ రాజకీయ పార్టీలో లేనివిధంగా కార్యకర్తల భద్రమైన భవితవ్యం కోసం జనసేనాని ప్రమాద భీమాతో కూడిన సభ్యత్వాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అనుకోని ప్రమాదం జరిగినప్పుడు కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్న ధైర్యాన్ని ఇవ్వటమే క్రియాశీలక సభ్యత్వ లక్ష్యమన్నారు. గత సంవత్సరంలో సుమారు ఆరు లక్షలకు పైగా క్రియాశీలక సభ్యత్వాలు నమోదు అయ్యాయని, మొన్న జరిగిన ఎన్నికల్లో కూటమి విజయంలో వీరంతా క్రియాశీలకంగా పనిచేశారన్నారు. ఈ నెల 18 నుంచి 28 వ తారీఖు వరకు జరిగే క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలన్నింటినీ పునర్నిర్మాణం చేసేందుకు అహర్నిశలు కృషిచేస్తున్న జనసేనానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సోమరౌతు అనురాధ అన్నారు.


## మొహరం వేడుకలలో పాల్గొన్న గునుకుల కిషోర్

శతఘ్ని న్యూస్: కోవూరు, మొహరం సందర్భంగా బుచ్చి కాశీ పాలెం, పీర్ల చావడి వద్ద జరిగిన వేడుకలలో జనసేన నాయకులు గునుకుల కిషోర్ పాల్గొన్నారు. కుల మతాలకతీతంగా నమ్మి తమ కోరికలు తీర్చాలంటూ అగ్నిగుండం తొక్కే విశేష్టత ఉన్న ఈ పీర్ల పండక్కి ఘనచరిత్ర ఉంది. మొహరం పండుగ అంటే ఇక్కడ ఉండే పెద్దావిడ దీవెనలు, ప్రతి సంవత్సరం కులమతాలకు అతీతంగా జరిగే వేడుకలు, నిద్రమేల్కొని తెల్లవారుజామున జరిగే అగ్నిగుండం కుటుంబ సభ్యులతో సంబరపడే చిన్ననాటి రోజులు గుర్తొస్తుంటాయి. పురాతన ఆచారాలను యధావిధిగా పాటిస్తున్న ముస్లిం యువతకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కోవూరు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ఘనచరిత్ర కలిగిన ఈ పీర్ల చావిడి అభివృద్ధికి కదిలి రావాలని పిలుపునిచ్చారు. మా బిడ్డలకు మంచి జరగాలంటూ తల్లిదండ్రులు కూడా వారి పేరు మీద ఎక్కడ పీర్లు ఉంచడం గుర్తు చేసుకుంటూ ప్రజలందరికీ మోహరం శుభాకాంక్షలు తెలిపారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 18 జూలై 2024




## ఎంపీడీవో వెంకటరమణకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం, జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ రేవు పాట దారుడు ప్రభుత్వానికి కట్టవలసిన 55 లక్షల రూపాయలు కట్టవలసి ఉన్నది ఎంపీడీవో మూడవ తారీకు నుండి 20వ తారీకు దాకా సెలవు మీద వెళ్లారు. ఈ 55 లక్షల ఒత్తిడి మేరకే ఆయన మిస్సింగ్ అయ్యారని పలువురు భావిస్తున్నారని ఆయన అన్నారు. ఎంపీడీవో వెంకటరమణకు మేము మీకు అండగా ఉంటాం. మీరు ఎటువంటి ఇబ్బందులు పడకుండా మేము చూసుకుంటాం అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడి మీ సమస్యను పరిష్కరిస్తామని ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు. పాట అయిపోయిన రోజువారి పాటగా మాజీ శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అనుచరుడు రెడ్డప్ప చిన్నదావేజి ఇచ్చారు. ఎవరైతే సమన్వయ కమిటీ అని పెట్టి వారికి ఇచ్చారు. 55 లక్షలు ప్రభుత్వానికి రావలసిన సొమ్మును ఆ సమన్వయ కమిటీ గాని లేదా పాట దారుడు గాని చెల్లించాలి లేని పక్షంలో వీరందరిపై కేసు వేస్తామని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ హెచ్చరించారు. ఎంపీడీవో వెంకటరమణ ఎక్కడ ఉన్న మేమంతా మీకు అండగా ఉంటాం అని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్య అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి ఆకన చంద్రశేఖర్, వలవల నాని, కొల్లాటి గోపికృష్ణ, నిప్పులేటి తారకరామారావు, పోలిశెట్టి సాంబ, గ్రంధి నాని మరియు నియోజకవర్గ జనసేన–టిడిపి–బిజెపి నాయకులు జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, బీసి బాలికల హస్టల్స్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్





శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణం 21 వార్డు ఎన్టీఆర్ కాలనీలోని ఎస్సీ, బీసీ బాలికల హాస్టల్స్ ను నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్స్ లోని ఉన్న వసతి, భోజనాలు, మౌళిక సదుపాయాలు విద్యార్థినిలను నాయకర్ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు భోజనాలు వడ్డించి వారితో కలిసి భోజనాలు చేశారు. హాస్టల్స్ లో అవసరమైన మరమ్మతు పనులు చేపడతామని అన్నారు. ఏ సమస్య వచ్చిన తనను సంప్రదించాలని విద్యార్థులకు నాయకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి వలవల నాని నిప్పులేటి తారక రామారావు భారతి సురేష్ పోలిశెట్టి సాంబ బొమ్మిడీ కృష్ణమూర్తి బొమ్మిడి సూర్యకుమారి కొల్లా బత్తుల వెంకటేశ్వరరావు గణేషణ శ్రీరామ్ చెన్నూరి పెద్దరాజు భీమల శ్రీనివాస్ గ్రంధి నాని ఓలేటి దేవి జడ్డు మల్లికార్జునరావు మరియు నియోజకవర్గ జనసేన–టిడిపి–బిజెపి నాయకులు జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుల కుటుంబాలను ఆదుకోవాలనే గొప్ప సంకల్పం..!



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 18వ తారీకు నుండి జరగబోయే క్రియాశీలక సభ్యత్వాల కార్యక్రమం గురించి జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. అధ్యక్షులు సాయికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది లక్షల పైగా సభ్యత్వాలు జరగాలి మరింత మంది జనసైనికుల కుటుంబాలను ఆదుకోవాలనే గొప్ప సంకల్పంతో అధ్యక్షుల వారు పిలుపునిచ్చారని, ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగి ఆసుపత్రి పాలైతే 50 వేల రూపాయలు వరకు మెడికల్ పాలసీ వర్తిస్తుందని, ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని నాయకులు తెలియజేశారు. మన నాయకులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని పార్టీలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపునివ్వడం జరిగింది. దానికి అనుగుణంగా వి.ఆర్.పురం మండలంలో సభ్యత్వ నమోదు ప్రక్రియలో జనసైనికులు, నాయకులు, వీర మహిళలు ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాగుల అంజనరావు, కొత్తూరి శేషు, మండల సహాయ కార్యదర్శి ముంజపు శ్రీరామ్, మండల యూత్ నాయకులు ముంజపు సాయిరాం, వంశీ, నవీన్, పవన్ పాల్గొన్నారు.

## క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ 3వ వార్షికోత్సవం



శతఘ్ని న్యూస్: నరసాపురం, క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ 3వ వార్షికోత్సవం(సి.జే.ఏ.సి) నరసాపురంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రిస్టియన్ జాయింట్ కమిటీ ద్వారా తెలుగు రెండు రాష్ట్రాల లో క్రైస్తవులు, దళితులు, మైనారిటీలు, పక్షాన కులాలకు మతాలకు అతీతంగా సి.జే.ఏ.సి బాధితుల పక్షాన పనిచేస్తుంది. ఈ మూడవ వార్షికోత్సవం నిమిత్తం ఆంధ్రప్రదేశ్ లో ఉన్న 260జిల్లాలో ఉన్న జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఉన్న ముఖ్య నాయకులు, సేవకులు, రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ మత సామర్యత కొరకు దేశంలోనే పాటుపడుతున్న ఏకైక సంస్థ సిజేఏసీ ఏ సమస్య మీకు ఉన్న నా దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వలన ఈ దేశంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందారని చట్టాల మీద రాజ్యాంగం మీద ప్రజలందరూ అవగాహన పొందాలని పలికారు. అనంతరం నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ మతసామరక్షత కొరకు అన్ని కులాల మతాల వారిని కలుపుకుని పనిచేస్తున్న క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అభినందించారు. నా నియోజకవర్గంలో మతసామరస్యత కొరకు కులాలకు మతాలకు పార్టీలకు అతీతముగా నా వంతు పూర్తి సహకారాన్ని మరియు నా నియోజకవర్గ ప్రజలకు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారా లా చదువుతున్న ఏడుగురు సభ్యుల్ని శాలువాతో సత్కరించారు. అంతేకాదు జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ మత సామరస్యత కొరకు అన్ని మతాల వారికి సమాన ప్రాధాన్యత ఇస్తారని అదే రీతిగా మమ్మల్ని కూడా పనిచేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజా సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.జే.ఏ.సి వ్యవస్థాపక అధ్యక్షులు రెవ.డా.బిషప్ జాషువా డానియల్, సి.జే.ఏ.సి జాతీయ గౌరవ అధ్యక్షులు రెవరెండ్ బిషప్ ఉటుకూరి రాజ కుమార్, సి.జే.ఏ.సి జాతీయ ఉపాధ్యక్షులు చింతాడ ఆనంద్ పాల్, సౌత్ జోనల్ అధ్యక్షులు తాళ్లూరి రెవరెండ్ ప్రభు దయాళ్, స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ బ్రదర్ సింహో పాల్, స్టేట్ ఈసీ మెంబర్ ఏసు పాదం, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు తిరుమాని యాకోబు & నర్సాపురం మొగల్తూరు మండల నాయకులు పాల్గొని సీజేఏసీ ద్వారా క్రైస్తవ సమాజానికి కాకుండా కుల మతాలకు అతీతంగా ఆధ్యాత్మిక సామాజిక న్యాయ ఆర్థిక సహాయము చేస్తూ బాధితులకు అండగా నిలబడి న్యాయము చేస్తున్నందుకు కొనియాడారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 18 జూలై 2024






## కూటమి అభ్యర్థులను బలపరుద్దాం-గెలిపిద్దాం: ఎమ్మెల్యే బత్తుల

శతఘ్ని న్యూస్: రాజానగరం, ఈ నెల 20 న జరగబోయేది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పాలకవర్గం ఎన్నికలలో భాగంగా నేడు రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని తెలుగుదేశం జనసేన-బీజేపీ పార్టీల కూటమి తరపున చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్లా శంకర్రావుని, దివాన్ చెరువు బ్రాంచ్ డైరెక్టర్ అభ్యర్థిగా నీలపాల సూర్య సత్యనారాయణ (పండు) ని అఖండ మెజారిటీతో గెలిపించాలని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరీ, జనసేన పార్టీ నాయకులు వై.శ్రీను, ఇతర ఎన్.డి.ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరుకొండ మండలంలో వారి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించడం జరిగింది.

## దివ్యాంగుని సమస్యను గాజువాక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళిన మాకా షాలిని



శతఘ్ని న్యూస్: గాజువాక నియోజకవర్గం 68వ వార్డు అప్పన కాలనీలో దివ్యాంగుడైన పిండి సూర్య, ఇద్దరు సోదరులతో తల్లి పిండి దుర్గ నివసిస్తున్నారు. భర్తను కోల్పోయి కుటుంబ భారం మోయలేక ఇబ్బందిపడుతున్న దుర్గ మరియు కుమారుడి 100% డిసేబిలిటీ విషయం 68వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షురాలు మాకా షాలినికి తెలియజేయగా వారి సమస్యలను గాజువాక ఎమ్మెల్యే మరియు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకొనివెళ్లారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, తక్షణమే కుమారునికి అర్హత ఉన్న 15 వేల రూపాయలు నెలకి దివ్యాంగ పెన్షన్ వచ్చేటట్టు కార్యాచరణ జరిగేలా చూస్తామని హామి ఇవ్వడం జరిగింది.

## మంచినీటి కుళాయిని ప్రారంభించిన కూటమి నాయకులు



శతఘ్ని న్యూస్: రాజంపేట, టి.సుండుపల్లి మండల పరిధిలో మడితాడు గ్రా మ ప ం చా య తీ వానరచపల్లి బిడికిలో రాజంపేట టిడిపి ఇంచార్జ్ సుగవాసి బా ల సు బ్ర హ్మ ణ్య ం గ్రామస్థులకు త్రాగునీటి కోసం నూతన బోర్ వేసి మోటర్ ను స్విచ్ బోర్డులో బటన్ నొక్కి త్రాగునీటి కుళాయిని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు అందరూ కలిసి త్రాగడానికి మంచి నీరు అందుబాటులోకి రావడంతో ఆనందబాష్పాలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పడి వెంటనే తమ గ్రామానికి త్రాగడానికి మంచి నీరు విడుదల చేసిన ఎన్డీయే ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు రామ శ్రీనివాస్, ఎం పి పి రాజమ్మ, మండల టీడీపీ అధ్యక్షులు కలే రెడ్డప్ప, కూటమి నాయకులు, స్థానికులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి: ఎన్డీయే కూటమి నేతలు



శతఘ్ని న్యూస్: రాజంపేట ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం మరియు ఎన్డీయే కూటమి నేతలు టి. సుండుపల్లి మండల పరిధిలో ముడుంపాడు గ్రామంలో పింఛా ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి రైతులకు ప్రయోజకరంగా ఉండే విధంగా పనులు చేసి ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి రైతులకు నీరు, సాగునీరు అందించాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ గతంలో పింఛా ప్రాజెక్టు కొట్టుకుపోయి ఈ ప్రాంత రైతులకు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ప్రస్తుతం ప్రాజెక్టు పనులు చేస్తున్నారని అయితే రైతులకు ఉపయోగపడే విధంగా పనులు పూర్తి చేయాలన్నారు గతంలో ప్రాజెక్టు తూర్పు భాగాన అనేక గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం ఉండేదని ప్రస్తుతం దారి లేకపోవడంతో గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని తమ దృష్టికి తీసుకు వచ్చారని కావున రహదారి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మరికొంత నిధులు మంజూరు చేసి ఈ రహదారి ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం పింఛా ప్రాజెక్టును సందర్శించి నీటి నిలువ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాజంపేట నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ పింఛా ప్రాజెక్టు పూర్తయి నీరు నిల్వ ఉంటే చుట్టుపక్కల గ్రామాలకు తాగునీటితోపాటు సాగునీటికి ఇబ్బందులు ఉండవని కావున పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ వెంకటరామయ్య, డిఇ వెంకటేశ్వరరావు ఏఈఈ మధుసూదన్ రావు, ఏఈ బాబు కాంట్రాక్ట్ నిర్వాహకులు చంద్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లే రెడ్డప్ప క్లస్టర్ ఇంచార్జి శివకుమార్ నాయుడు ఎంపీపీ రాజమ్మ లాయర్ ఈశ్వరయ్య శివారెడ్డి వెంకటేశ్వర్లు నాయుడు శివరాం నాయుడు సురేష్ నాయుడు ప్రసాద్ రాజు మేకల మహబూబ్ బాషా, చిట్టెం రామచంద్ర బాలయ్య, మాజీ సర్పంచ్ నాగయ్య నాగ సుబ్బయ్య రామాంజులు గిరిజన నాయకులు ఆనంద్ నాయక్ జయరాం నాయక్ బీలు నాయక్ దళిత నాయకులు చంద్రమౌళి బాలయ్య పలువురు జనసేన, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి.గన్నవరం నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే గిడ్డి

శతఘ్ని న్యూస్: పి.గన్నవరం మండలంలోని పి.గన్నవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ బుధవారం క్రియాశీల సభ్యత్వ వాలంటీర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పి.గన్నవరం నియోజకవర్గంలో ఈసారి అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి పి.గన్నవరం నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధ్యక్షులు, కన్వీనర్లు, జిల్లా నాయకులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

SRI TV

గురువారం, 18 జూలై 2024






## గ్రామస్తుల కోరికలు ఫలించి అంతా బాగుండాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, గ్రామస్తుల కోరికలు ఫలించి బలుసులమ్మ అమ్మవారి ఆశీస్సులతో అంతా బాగుండాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఆషాడమాసం పర్వదినం సందర్భంగా బుధవారం తాడేపల్లిగూడెం మండలం పడాల గ్రామంలో వేంచేసియున్న శ్రీ బలుసులమ్మ వారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ 60 ఏళ్ల అనంతరం అమ్మవారి జాతర అత్యంత వైభవంగా నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ఆషాడమాసం సందర్భంగా అమ్మవారికి గ్రామస్తులు, మహిళలు సారె సమర్పించడం జరిగిందన్నారు. బలుసులమ్మ అమ్మవారి ఆశీస్సులతో గ్రామస్తులు, మహిళలు అంతా బాగుండాలని ఆకాంక్షించారు.



## ఎస్పి అద్నాన్ నయీమ్ అస్మి ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బొలిశెట్టి

శతఘ్ని న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నందు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ అస్మి ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి తాడేపల్లిగూడెం నియోజకవర్గ లా అండ్ ఆర్డరుపై మరియు సమస్యలపై వివరిస్తూ పలు అంశాలపై చర్చించిన తాడేపల్లిగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్.




### క్రియాశీలక సభ్యత్వ (ఉమ్మడి తూర్పు గోదావరి) వాలంటీర్ కోసం సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్

| | |
|---|---|
| Busala Manibabu | 9177430225 |
| Satyamsetty SomaRaju (Rajesh) | 9652125210 |
| Gundra Durga Vara Prasad | 9000273028 |
| Challa Sasikanth | 8143198700 |
| Gandi Yarish Kumar | 9848555480 |
| Gollapalli Chandra Sekhar | 9650111768 |
| Koppisetti Rohith | 7659825182 |
| Pepakayala Raajeev | 9949901060 |
| Galidevara Thamesh | 9848909039 |
| Achuluri Vara Prasad | 9989135385 |
| Guggilapu Vivek | 9885222526 |
| Palla Chakradhar | 7842305870 |
| Nandikolla Satya Prakash | 9542547666 |
| Palacholla Venu Gopala Krishna | 9618724567 |
| Sunkara Venkatesh | 9985118532 |
| Yenumula LakshmanaRao | 9866344089 |
| Satya sai sivakumar M | 9490504676 |
| Pennamreddy Nagababu | 9242741055 |
| Siva Sankar Varaprasad | 9618033444 |
| Saladi Prasanna Kumar | 9985169167 |
| Pindi Suresh | 6586060527 |
| Rama Krishna Venta pati | 8688618813 |
| Rama Krishna Venta pati | 8688618813 |
| Yellisetti Lokesh Sai Raj | 8309690706 |
| Arine Rajesh | 8099170659 |
| Dwarapureddy DurgaRao | 8500795699 |

